# AIIMS, Bibinagar Conducts First Voluntary Blood Donation Camp in collaboration with Indian Red Cross Society

## ఎయిమ్స్‌లో రక్తదాన దినోత్సవం



రక్తదానం చేస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్

బీబీనగర్ : జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం బీబీనగర్ ఎయిమ్స్‌లో బ్లడ్ డొనేట్ క్యాంప్ నిర్వహించారు. ఎయిమ్స్‌లోని వైద్యాధికారులు, సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, ప్రొఫెసర్ రాహుల్‌నారంగ్, డాక్టర్ పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ప్రాణాలు రక్షించొచ్చు

బీబీనగర్: రక్తదానం సామాజిక బాధ్యత అని, ఆరోగ్యవంతులందరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా పిలుపునిచ్చారు. జాతీయ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని బీబీనగర్ ఎయిమ్స్‌లో 1వ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని డీన్ డా.రాహుల్ నారంగ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నీరజ్ అగర్వాల్‌తో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్‌తో కలిసి స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. వికాస్ భాటియా, నీరజ్ అగర్వాల్ రక్తదానం ఆవశ్యకతను వివరించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ రక్తదానంతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారి ప్రాణాలు కాపాడొచ్చని తెలిపారు. డాక్టర్ నీరజ్ అగర్వాల్, ఎయిమ్స్ అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది మొత్తం కలిసి మొత్తం 84 మంది దాతలు రక్తదానం చేసినట్లు తెలిపారు. వైద్యులు శ్యామల, కల్యాణి, సంగీత, రష్మి జరాడ్, మహేశ్వర్‌రెడ్డి, గోవింద్ పాల్గొన్నారు.